## మృతదేహం లభ్యం

శ్రీరాంపూర్, అక్టోబర్ 5: శ్రీరాంపూర్ కాలనీకి చెందిన సందవేని మోహన్(25) మృతదేహం ఇందారం సమీపంలోని గోదావరిలో లభ్యమైనట్లు శ్రీరాంపూర్ ఎస్ఐ రాజేశ్ తెలిపారు. మోహన్ ఈనెల 2న రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు వెతికినా లభించకపోవడంతో ఈనెల 3న కుటుంబ సభ్యులు శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ రాజేశ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, గోదావరిలో మృతదేహం లభ్యమైంది.

# నస్పూర్ మున్సిపల్ అభివృద్ధికి కృషి

■ మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 5: నస్పూర్ మున్సిపల్ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే దివాకర్‌రావు తెలిపారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఎస్‌డీఎఫ్, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.1.63 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో పర్యటించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు చెప్పారు. బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కేవలం మూడేళ్లలో 11వ వార్డులో రూ.5కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కౌన్సిలర్లు జబీన్‌హైమద్, పంబాల గంగాఎర్రయ్య, నాయకులు గర్శె రామస్వామి, భూపతి మధూకర్, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, పానుగంటి సత్తయ్య, రౌతు రజిత, కొప్పర్తి రాజం, దగ్గుల మధు, కాటం రాజు, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.


సీసీసీ నస్పూర్‌లో అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

### స్పోర్ట్స్ కిట్లు అందజేసిన ఎమ్మెల్యే

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 5 : మంచిర్యాల మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం మున్సిపాలిటీలోని తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు ఎమ్మెల్యే దివాకర్ రావు క్రీడాకిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, కౌన్సిలర్లు, కమిషనర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
WANTED
jobs Apply Now!
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

CHANGE OF NAME
I, SYED MASIR HAMDAN (Old Name) R/o. H.No. 7-3-29/48/1, ZOHRANAGAR Colony Nirmal, hereby declare that I have changed my name as MASIR HAMDAN (New Name)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# అన్ని రకాల కూరగాయలు పండించాలి

■ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి

కెరమెరి, అక్టోబర్ 5: పోషణ వాటికల ద్వారా ఏర్పాటు చేసిన తోటల్లో అన్ని రకాల కూరగాయలు పండించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి సూచించారు. మండలంలోని కొలాంగూడ గ్రామం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన తోటను ఆసిఫాబాద్ డీఎల్‌పీవో ఉమర్ షరీఫ్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాజా కూరగాయలతో వంటలు చేసి పిల్లలు, గర్భిణులకు భోజనం పెడితే పోషకపదార్థాలు అధికంగా దొరుకుతాయన్నారు. గ్రామపంచాయతీల వారీగా మొక్కల పెంపకంపై దృష్టి సారించాలని సూచించారు. పల్లె ప్రకృతివనాలు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్, సర్పంచ్ కుమ్రం నానేశ్వర్, కార్యదర్శులు వాజిద్, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.


తోటలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

### అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 5: జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, మహిళా సంక్షేమ శాఖ అధికారులతో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణం, పాఠశాలల అదనపు తరగతుల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతం చేయాలి

■ ప్రభుత్వ విప్ బాల్క సుమన్

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 5: చెన్నూర్ పట్టణంలో మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు 50 పడకల ప్రభుత్వ దవాఖాన భవన ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం మంత్రి హరీశ్ రావు చేతుల మీదుగా నిర్మించిన 50 పడకల దవాఖానతో పాటు, మండలంలోని సుద్దాల వాగుపై నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం రూ. 50 కోట్లతో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని విప్ తెలిపారు. అనంతరం పాత బస్టాండ్ (అంబేద్కర్ చౌక్)లో రోడ్ షో, బహిరంగ సభా కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, రామకృష్ణపూర్, మందమర్రి, క్యాతన్‌పల్లి మండలాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని కోరారు.

### దరఖాస్తు చేసుకోవాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 5: జిల్లాలోని పీవీటీజీ గిరిజన విద్యార్థులు ఉచిత నీట్ కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని గిరిజన గురుకులాల సమన్వయాధికారి గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ గిరిజన గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని హయత్ నగర్ పీవీటీజీ ప్రతిభా కళాశాలలో 50 మందికి చితంగా నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇంటర్ బైపీసీలో ఉత్తీర్ణులైన అర్హత కలిగిన పీవీటీజీ తెగకు చెందిన విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాలతో ఉట్నూర్ ఆర్సీవో కార్యాలయంలో, ఆసిఫాబాద్ పీవీటీజీ గురుకులంలో సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఆసిఫాబాద్ ప్రిన్సిపాల్ సురేశ్‌ను 9490957303 ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

### అక్రమ కలప పట్టివేత

దండేపల్లి, అక్టోబర్ 5: దండేపల్లి మండలంలోని ద్వారకలో రామగుండం టాస్క్‌ఫోర్స్ సీఐ ఆకుల అశోక్ ఆదేశాల మేరకు గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు రూ.20వేల కలపను పట్టుకున్నారు. పట్టుబడ్డ కలపను అటవీ శాఖాధికారులకు అప్పగించారు. ఈ దాడుల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న, సిబ్బంది రాజు, తిరుపతి, ఎఫ్‌బీవో అనిల్, సిబ్బంది ఉన్నారు.

# చోరీ నింద మోపారని..

■ డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

■ హాస్టల్ వార్డెన్, ఐదుగురు విద్యార్థులపై కేసు

నెన్నెల, అక్టోబర్ 5: వసతి గృహంలో దొంగతనం చేశాడనే నిందారోపణతో తోటి విద్యార్థులు అవమాన పర్చారని మనస్తాపం చెంది డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. నెన్నెల ఎస్సై శ్యాంపటేల్ కథనం ప్రకారం.. మండల పరిధిలోని జోగాపూర్ గ్రామానికి చెందిన కామెర ప్రభాత్(20) మందమర్రిలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహంలో ఉంటూ మంచిర్యాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం ఉదయం వసతి గృహంలోనే ఉంటున్న ఓ విద్యార్థికి చెందిన రూ.1100 దొంగిలించాడనే నెపంతో మరికొందరు విద్యార్థులు ప్రభాత్‌ను మందలించారు. నువ్వే దొంగతనం చేశావంటూ దాడి చేశారు. దీంతో మనస్తాపానికి గురైన ప్రభాత్ బుధవారం ఇంటికి వచ్చి కూల్ డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగాడు. కొద్ది సేపటి తరువాత కడుపులో తీవ్రమైన నొప్పి వస్తుందని పడిపోయాడు. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఏమైందని ప్రశ్నించగా హాస్టల్‌లో తాను దొంగతనం చేశానని తన తోటి విద్యార్థులు కొట్టారని, అవమానం భరించలేక పురుగుల మందు తాగినట్లు చెప్పాడు. వెంటనే ప్రభాత్‌ను 108 అంబులెన్స్‌లో మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ప్రభాత్ సోదరుడు రాజశేఖర్ ఫిర్యాదు మేరకు హాస్టల్‌లో ఉంటున్న ఐదుగురు విద్యార్థులతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన వార్డెన్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్యాంపటేల్ తెలిపారు.


ప్రభాత్(ఫైల్)

# డీఎంహెచ్‌వోగా సుబ్బారాయుడు బాధ్యతల స్వీకరణ

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 5: మంచిర్యాల ఇన్‌చార్జి జిల్లా వైద్యాధికారి డా.జీ సుబ్బారాయుడుకు ఉద్యోగోన్నతిని కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డిప్యూటీ సివిల్ సర్జన్‌గా వున్న ఆయనకు సివిల్ సర్జన్‌గా పదోన్నతిని కల్పించి, పూర్తిస్థాయి జిల్లా వైద్యాధికారిగా ఉద్యోగోన్నతిని కల్పించారు. ఈ మేరకు గురువారం జిల్లా వైద్యాధికారిగా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ కాన్పుల పెంపునకు కృషి చేస్తానన్నారు. డీఎంహెచ్‌వో సుబ్బారాయుడిని ఆయన కార్యాలయంలో మంచిర్యాల జిల్లా పారామెడికల్ ఐక్యకార్యాచరణ కమిటీ(జేఏసీ) సభ్యులు కలిసి సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోగరి ప్రభాకర్, అల్లాడి శ్రీనివాస్, గుండేటి నాందేవ్, జగదీశ్, శంకర్, వెంకటేశ్వర్లు, శివకుమార్, మెడికల్ జేఏసీ సభ్యులు డా.సయ్యద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.


సుబ్బారాయుడిని సన్మానిస్తున్న పారామెడికల్ జేఏసీ సభ్యులు

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677